https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 341 శుక్రవారం 27-2-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా? అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను... మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు 9989788438, 9505285656.

## మీరెళ్తారా.. నన్ను వెళ్లమంటారా?

- మీరు క్షేత్రస్థాయి పర్యటనలు చేయకుంటే నేనే ఆకస్మిక తనిఖీలు చేస్తా
- గదుల్లో కూర్చుంటే వాస్తవాలు తెలియవు
- అధికారులైనా, నేతలైనా ఫీల్డుకెళ్లాల్సిందే
- ప్రజలతో మాట్లాడినప్పుడే సమస్యలు తెలుస్తాయి
- కల్తీ పాలు, డయేరియాలపై ఉదాసీనత వద్దు
- బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలందించండి
- ఘటన జరగక ముందే పర్యవేక్షణ ముఖ్యం: సీఎం
- శ్రీకాకుళం, తూ.గో అధికారులతో సమీక్ష



**అమరావతి/రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 26**

'మీరు క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్తారా? లేక మీ బదులు నేను వెళ్లడం మొదలు పెట్టమంటారా?' అని సీఎం చంద్రబాబు అధికారులను ప్రశ్నించారు. మీరు ఫీల్డుకు వెళ్లకుంటే.. తాను వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేయడం మొదలు పెడతానని స్పష్టం చేశారు. ఆకస్మిక తనిఖీలు, క్షేత్రస్థాయి పర్యటనలను పూర్తిగా విస్మరించారని, గదుల్లో కూర్చుంటే వాస్తవాలు తెలియవని వ్యాఖ్యానించారు. అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా క్షేత్రసాయికి వెళ్లాలని.. ప్రజలను కలిసి మాట్లాడనప్పుడే సమస్యలు తెలుస్తాయని స్పష్టం చేశారు. అలాంటి పర్యటనల ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. శ్రీకాకుళం పట్టణంలో నీటి కలుషితం కారణంగా ప్రబలిన డయేరియా, రాజమండ్రిలో కల్తీ పాల కారణంగా పలువురు చనిపోయిన ఘటనలపై సీఎం చంద్రబాబు గురువారం అసెంబ్లీలోని తన చాంబర్ నుంచి శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. కల్తీ పాల ఘటనపై ఉదాసీనత వద్దని సూచించారు. రెండు ఘటనల్లో బాధితులకు అందుతున్న వైద్య సాయంపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అన్నివిధాలా అండగా ఉండాలని, స్పెషలిస్టులతో అత్యుత్తమ వైద్య సేవలందించాలని సూచించారు. ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైన ఘటనల్లో బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డయేరియా ఘటనపై శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు 129 డయేరియా కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం 107 మందికి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నామని, మిగతా వారు డిశ్చార్జి అయ్యారని చెప్పారు. 'డయేరియా పరిస్థితిని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. పైపుల ద్వారా నీటి సరఫరాను నిలుపుదల చేసి, ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నాం. ఇంజనీరింగ్ బృందాలు వివిధ చోట్ల 40 లీకులను గుర్తించి, మరమ్మతులు చేపట్టారు. సిబ్బంది, యంత్రాలతో పారిశుధ్య నిర్వహణ చేపట్టాం' అని తెలిపారు. విశాఖ నుంచి మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ను శ్రీకాకుళానికి తరలిస్తున్నామని, ప్రభావిత ప్రాంతాల్లో 24 గంటలు అందుబాటులో ఉండేలా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామని వివరించారు.

# 100 పబ్లిక్ స్కూళ్లు

## రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో.. ఈ ఏడాదే ప్రారంభించాలి

- 'క్యూర్'లో సకల సౌకర్యాలతో సర్కారీ బడులు.. ఏడాదిలో పూర్తి కావాలి
- ఏఐపై టీచర్లు, లెక్చరర్లకు స్వల్పకాలిక శిక్షణ.. విద్యాశాఖ సమీక్షలో సీఎం
- త్వరలో హార్వర్డ్ వర్సిటీతో ఎంసీహెచ్ఆర్‌డీ ఒప్పందం
- గిట్టనివారు న్యాయస్థానాలకు వెళ్లి గ్రూప్-1ను ఆపాలనుకున్నారు
- ప్రభుత్వ అధికారులు విలువలు, బాధ్యతలు విస్మరించొద్దు
- నేనే మీకు ఐఏఎస్, ఐపీఎస్ పదోన్నతుల పత్రాలిస్తా
- గ్రూప్-1, 2 అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 26**

రాష్ట్రవ్యాప్తంగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఈ ఏడాదే ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 100 నియోజకవర్గాల్లో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. తరగతి గదులు, క్రీడా మైదానం, ఇతర అన్ని రకాల వసతులు, బోధనా సిబ్బంది, రవాణా సౌకర్యం కలిగి ఉన్న రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే ఈ 100 పాఠశాలలూ ఉండాలని సీఎం ఆదేశించారు. గురువారమిక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రూప్ 1, 2 నూతన అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యకు చిరునా మాగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు ఎంత వ్యయమైనా వెనకాడేది లేదని స్పష్టం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో నిర్మించాలని ఇంజనీర్లను ఆదేశించారు. క్యూర్ పరిధిలో నిర్దేశించుకున్న 12 సమీకృత పాఠశాలల నిర్మాణం ఏడాదిలో పూర్తి కావాలన్నారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ వంటి బడుల్లో ఉండే అన్ని వసతులూ ఈ సమీకృత పాఠశాలల్లో ఉండాలని స్పష్టం చేశారు. క్యూర్‌లో అప్‌గ్రేడ్ చేయనున్న 17 స్కూళ్లు; అదనపు తరగతులు, ఇతర వసతులు కల్పించనున్న 164 పాఠశాలల పనుల్లో రాజీ పడొద్దని సూచించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో 99 రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల్లో వారం రోజులు విద్యా సంబంధిత అంశాలకు కేటాయించాలని సీఎం సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు.. పాఠశాలలు, కళాశాలలను సందర్శించి వసతుల కల్పన, ఇతర అంశాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. కృత్రిమ మేధ ప్రపంచాన్ని శాసిస్తున్న నేపథ్యంలో పాఠశాల స్థాయి నుంచే దాని బోధనకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఏఐపై ఉపాధ్యాయులు, అధ్యాపకులకు స్వల్పకాలిక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏఐతో ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్పులు తెలుసుకుని, మన విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకునేలా సన్నద్ధత ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించాలని రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై అధికారులు, హరేకృష్ణ మిషన్ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. అల్పాహారంతో పాటు ప్రతి విద్యార్థికీ పాలు అందజేయాలని, వాటిని విజయ డెయిరీ నుంచి సేకరించాలని చెప్పారు. విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి కిట్ అందజేయాలని.. అందులో స్కూల్ బ్యాగ్, పెన్నులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, జామెట్రీ బాక్సులు, డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఉండాలని సీఎం తెలిపారు.

## రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారు

### అఫిడవిట్‌తో సాదాబైనామాలకు ఉరితాడు: హరీశ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 26**

: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, కాంగ్రెస్ నాయకుల మాటలు కోటలు దాటుతున్నా చేతలు గడప దాటడం లేదని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. రెవిన్యూ శాఖలో విపరీతమైన అవినీతి జరుగుతుందని, రోజూ ఏదో ఒకచోట తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు ఏసీబీకి పట్టుబడుతున్నారని, కింది స్థాయి అధికారుల నుంచి మంత్రి కార్యాలయం వరకు అంతా అవినీతేనని విమర్శించారు. సిద్దిపేట తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన.. ఆ సమయంలో సిబ్బంది లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. స్వయాన మంత్రి కుమారుడే భూకబ్జాలకు పాల్పడితే అతనిపై కేసులు పెట్టాల్సిన ప్రభుత్వం ఆ భూమిని కాపాడేందుకు కృషి చేసిన సీఐని బదిలీ చేసిందని మండిపడ్డారు. భూమి అమ్మిన వ్యక్తి నుంచి అఫిడవిట్ తీసుకురావాలన్న నిబంధన విధించి సాదాబైనామాకు ఉరితాడు బిగించారని ధ్వజమెత్తారు. భూ భారతి పేరిట కాంగ్రెస్ మార్క్ అవినీతి జరుగుతోందని ధ్వజమెత్తారు. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్ స్లాట్ క్యాన్సిల్ చేసుకున్న వారికి రెండున్నరేళ్లుగా డబ్బులు చెల్లించడం లేదని, దీనిపై అసెంబ్లీలో నిలదీస్తే వెంటనే ఇస్తామని ప్రకటించిన మంత్రి.. ఇంత వరకు రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు.

## మీడియా అక్రిడిటేషన్ కార్డుల గడువు 2 నెలలు పొడిగించాం

### హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం



**హైదరాబాద్, ఫిబ్రవరి 26**

రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఉన్న మీడియా అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈనెల 28తో ముగిసిపోతోందన్న వాదనలో వాస్తవం లేదని.. మరో రెండు నెలల పాటు ఆ కార్డుల చెల్లుబాటు గడువును పొడిగించినట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. అయితే ఏప్రిల్ 30 వరకు అక్రిడిటేషన్ కార్డుల గడువున్నందున ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం మీడియా గుర్తింపు కార్డులకు సంబంధించి జారీ చేసిన జీవో 252 చట్టబద్ధతను సవాల్ చేస్తూ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది బర్కత్ అలీఖాన్ వాదిస్తూ.. ఈ పిటిషన్ విచారణలో ఉండగానే గుర్తింపు కార్డుల గడువు ముగుస్తుందని.. దీనివల్ల పిటిషనర్లు ఇబ్బంది పడతారన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ.. ప్రస్తుతమున్న గుర్తింపు కార్డుల గడువును మరో రెండు నెలలు ప్రభుత్వం పొడిగించిందని.. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు వృత్తిపరమైన విధులు నిర్వహించడంలో, కార్యక్రమాలకు హాజరు కావడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. వాదనల అనంతరం విచారణ నాలుగు వారాలకు వాయిదా పడింది.

## ఏటీఎం నుంచి మీకూ.. డబ్బులు ముట్టాయా!?

- కాళేశ్వరంపై సీబీఐతో విచారణ ఎందుకు జరపడం లేదు!?
- బీజేపీని నిలదీసిన మంత్రులు పొంగులేటి, పొన్నం, వివేక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26**



"కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పార్టీకి ఏటీఎంలాంటిదని అమిత్ షా, నడ్డా పలుమార్లు చెప్పారు. మరి, కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకి అప్పగిస్తే విచారణ ఎందుకు చేయడం లేదు!? ఆ ఏటీఎం నుంచి మీకూ నగదు బదిలీ జరిగిందా!?" అని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ బీజేపీని నిలదీశారు. బావా బామ్మర్దులు ఒళ్లంతా విషం నింపుకొని ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ.. అచ్చోసిన ఆంబోతుల్లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై కేంద్ర సంస్థలు ఇచ్చిన నివేదిక ఆధారంగానే పీసీ ఘోష్ కమిషన్ వేశామని, కేసును సీబీఐకి అప్పగించామని, బీజేపీ, బీఆర్ఎస్ లాలూచీతో విచారణ ముందుకు సాగడం లేదని దుయ్యబట్టారు. ప్రజలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన ప్రతిపక్షం.. పింక్ ట్యూబ్‌లను అడ్డు పెట్టుకుని అబద్ధపు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. సచివాలయంలో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లీకేజీ గత పాలకుల హయాంలోనే వెలుగులోకి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా విచారణ చేయించామని, అవి ఇచ్చిన నివేదికల ఆధారంగా పీసీ ఘోష్ కమిషన్ వేసి.. నివేదికపై అసెంబ్లీలో చర్చించామని రెవెన్యూ మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.

## అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్‌గా తెలంగాణ

### 'ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026' సదస్సులో మంత్రి దుద్దిళ్ల



**హైదరాబాద్, ఫిబ్రవరి 26**

తెలంగాణను దేశంలోని అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్‌ల్లో ఒకటిగా తీర్చిదిద్దడానికి తమ సర్కారు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఆ దిశగా మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ ఇంటిగ్రేషన్, పాలసీ అండ్ రెగ్యులేటరీ ఫెసిలిటేషన్, సస్టైనబిలిటీ అండ్ గ్రీన్ లాజిస్టిక్స్, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్‌తో కూడిన 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం' అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని ముంబైలో జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో 'మెస్సే ముంచెన్ ఇండియా (మెస్సే ముంచెన్ జర్మనీ అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో జరిగిన 'ట్రాన్స్‌పోర్ట్ లాజిస్టిక్ ఇండియా-2026' సదస్సులో ఆయన చెప్పారు.

## న్యాయవ్యవస్థపై తుపాకీ పేల్చారు!

### నెత్తురోడుతోంది.. సీజేఐ సూర్యకాంత్ తీవ్ర ఆవేదన



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:**

'న్యాయవ్యవస్థలో అవినీతి' పాఠ్యాంశాన్ని 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో చేర్చిన జాతీయ విద్యాపరిశోధన-శిక్షణ మండలి (ఎన్సీఈఆర్‌టీ)పై సుప్రీంకోర్టు మరోసారి మండిపడింది. న్యాయవ్యవస్థపై తుపాకీ పేల్చారని.. అది రక్తమోడుతోందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్ (పార్ట్2)' పేరుతో ఉన్న సదరు పాఠ్యపుస్తకాన్ని సంపూర్ణంగా, సమగ్రంగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. దాని భౌతిక, డిజిటల్ ప్రతులను సీజ్ చేయాలని ఆదేశించారు. పుస్తకాన్ని మళ్లీ ప్రచురించడం గానీ, ముద్రించడం గానీ చేయరాదని.. డిజిటల్ గానూ పంపిణీ చేయరాదని స్పష్టంచేశారు. ఇంత వివాదాస్పద అంశాన్ని పాఠ్యపుస్తకంలో చేర్చిన వారిపై ఎందుకు కోర్టు ధిక్కార చర్యలు తీసుకోకూడదో చెప్పాలంటూ ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు, కేంద్ర పాఠశాల విద్య కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీచేశారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ బుధ వారం.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలితో కూడిన ధర్మాసనం ముందు ఈ అంశాన్ని ప్రస్తావించగా.. దీనిని సుమోటోగా తీసుకుని ఇప్పటికే ఆదేశాలిచ్చానని చీఫ్ జస్టిస్ చెప్పడం తెలిసిందే. గురువారం త్రిసభ్య ధర్మాసనం సుమో టోగా విచారణ చేపట్టింది. ఈఅధ్యాయంలో అవమానకర అంశాలున్నా యని.. దీని వెనుక చాలా లోతైన కుట్ర కనిపిస్తోందని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. వ్యవస్థ గౌరవ ప్రతిష్ఠలను దెబ్బతీసే ఉద్దేశపూర్వక చర్యగా భావిస్తున్నామని చెప్పారు. 'బాధ్యులపై వేటు పడక తప్పదు. లోతైన దర్యాప్తు జరపాలనుకుంటున్నాం'అని తెలిపారు. 'న్యాయవ్యవస్థలో అవినీతి'పై 8వ తరగతి పాఠ్యపుస్తకంలో ఓ అధ్యాయం ఉందని ఓ దినపత్రికలో వచ్చిన వ్యాసం చూసి షాకయ్యామని ధర్మాసనం పేర్కొంది. దీనిని ప్రచు రించింది ఎన్‌సీఈఆర్‌టీయేనా అనేది వాకబు చేయాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్‌ను ఆదేశించామని తెలిపింది. పూర్తి నిర్లక్ష్యంగా, బాధ్యత లేకుండా.. ధిక్కారపూర్వకంగా.. దురుద్దేశపూరితం గా పుస్తకంలో రాసి.. ఆత్మపరిశీలన చేసుకోకపోగా. అంశాలను సమర్థిస్తూ ఎన్‌సీ ఈఆర్‌టీ డైరెక్టర్ నిర్లక్ష్యంగా వివరణ ఇచ్చారని ఆక్షేపించింది. 'పుస్తకంలోని విష యాన్ని ప్రాథమికంగా పరిశీలించాక.. డైరెక్టర్ స్పందన చూశా క.. న్యాయవ్యవస్థ అధికారాన్ని,గౌరవాన్ని దెబ్బతీసే చర్యగా పరిగణించాం.

# సౌకర్యాలు లేని కేజీవీబీలు...

**నిజామాబాద్**

నిర్మల్ జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లల కోసం సర్వ శిక్ష అభియాన్ కింద ఏర్పాటు చేసిన కేజీబీవీ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు వరదల్లో వచ్చి పడుతున్నాయి. నిర్మల్ జిల్లాలో మొ త్తం 19 కేజీబీవీ ఉన్నాయి. ఈ పాఠశాలలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రవేశా లు కల్పిస్తున్నారు. 6 నుంచి 10 తరగతి వర కు ఉన్న పాఠశాలలో 240 మంది ఇంటర్ వరకు ఉన్న కేజీబీవీలో 340 మంది విద్యార్థులను చేర్చుకోవాల్సిన నిబంధన ఉన్న జిల్లా వ్యాప్తంగా ఈ విద్యాసంస్థల్లో ఆడపిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతున్నారు.ప్రతి తరగతిలో 40 మంది విద్యార్థులు మాత్రమే చేసుకోవలసి ఉండగా స్థానికంగా ఉన్న పోటీ నేపథ్యంలో ఒక్కొక్క క్లాసులో 50 నుంచి 70 మంది వరకు విద్యార్థులు చదువుతున్నట్టు కేజీబీవీఎస్ఓ లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీలకు ప్రభుత్వ భవనాలు ఉన్నప్పటికీ అం దులో 240 మంది పాఠశాల స్థాయిలో 3 60 మంది కళాశాల స్థాయిలో వసతులు కల్పించవలసి ఉన్న పరిమితికి మించి విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడంతో కేజీబీవీలు విద్యార్థులతో కటకటలాడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఐదవ తరగతి పాసైన బాలికలందరినీ గురుకులాల్లో రీయంత్రీ పరీక్ష రాయించిన అక్కడ సీట్లు తక్కువగా ఉండటంతో తిరిగి కేజీబీవీ వైపు మొగ్గు చూపుతున్నట్టు కేజీబీవీ ఉపాధ్యాయులు తెలిపారు.జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలో గత రెం డేళ్లుగా విద్యార్థుల అడ్మిషన్ల జోరుగా సాగుతున్నాయి. కేజీబీవీ పాఠశాలలో ఆడపిల్లల కు రక్షణగా ఉండడం, మంచి చదువు అం దించడం పోషక విలువలు ఆహారం ప్రతిరోజు వ్యాయామం ఆటలు ఇతర సామాజిక అంశాలపై ఆడపిల్లలకు విద్య అందించడం తో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు కేజీబీల వైపు మొగ్గు చూపేలా ప్రోత్స హిస్తున్నారు. ఈ పాఠశాలలో చేర్చే పిల్లల్లో తల్లిదండ్రులు లేని వారు ఆర్థికంగా పేదరికం లో ఉన్నవారు కార్మికుల పిల్లలు వ్యవసాయ కూలీల పిల్లలు ప్రాధాన్యత క్రమంలో చేర్పిం చు కోవలసి ఉన్న స్థానిక నేతల ఒత్తిళ్లు రాజకీయ పైరవీలు అధికారుల సూచనలు కారణంగా వేరే పిల్లలు కూడా చేర్చుకోవాల్సి వస్తుందని ఎస్వోలు వాపోతున్నారుఈ సం వత్సరం ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం ప్రతి క్లాసులో 40 మంది విద్యార్థులను మాత్రమే తీసుకోవాల్సి ఉన్న మెజార్టీ కేజీబీవీలో 60 నుంచి 70 వరకు అడ్మిషన్లు నిర్వ హించగా మరో 20 మంది వెయిటింగ్‌లో ఉన్నట్లు కేజీబీవీ పాఠశాలల నిర్వహకులు తెలిపారు. కేజీబీవీలో విద్యాబోధన అవసరమయ్యే తరగతి గదులు బెంచీలు మరుగు దొడ్లు స్నానపు గదుల కొడతా డైనింగ్ హాల్ కొత్త కారణంగా విద్యార్థులు దశలవారీగా భోజనం చేస్తున్నారు. పాఠశాల భవనాలు కొన్ని కొత్తవి కాగా పాత భవనాలు నిర్వహిస్తున్నావుగా అవి వర్షాలకు కురుస్తూ విద్యా ర్థులు చదువుకో ఆటంకం కలిగిస్తున్నాయి. ఇప్పటికే అన్ని కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్లు క్లోజ్ అని నోటీసు బోర్డులు అందించా రు అయినా తమ పిల్లలను చేర్చుకోవాలని తల్లిదండ్రులు ఇంకా పాఠశాల చుట్టూ తిరుగుతున్నారు. కేజీబీవీ పాఠశాలలో ఒకవైపు విద్యార్థుల అడ్మిషన్ల మరోవైపు రాజకీయ ఒత్తిళ్లు మౌలి క సదుపాయాల కొడత విధులు నిర్వహిస్తున్న ఎస్వోలు ఇతర సిబ్బందిపై తీవ్ర ఒత్తి డిని ఎదుర్కొంటున్నట్టు ప్రచారం జరుగుతుంది. నిర్మల్ జిల్లాలోని అన్ని కేజీబీవీలో ఒక్కొక్క తరగతిలో 40 మంది అడ్మిషన్లను మాత్రమే తీసుకోవాల్సి ఉండగా నర్సాపూర్ దిల్వార్పూర్ నిర్మల అర్బన్ లక్ష్మణ్ చందా మామడ సారంగాపూర్ తదితర ప్రాంతాల్లో రెట్టింపు అడ్మిషన్లు నమోదు చేసుకోవడంతో తమ పిల్లలను కచ్చితంగా కేజీబీవీలో చేర్పించుకోవాలని తల్లిదండ్రులు ఎమ్మెల్యేలు మంత్రుల సిఫార్సులను కళాశాలపై రుద్దడంతో వారు మనోవేదనకు గురవుతున్నారు.సౌకర్యాల విషయంలో స్పందించని ప్రజాప్రతినిధులు తమ అనుచరుల పిల్లలు మాత్రం కేజీబీవీ లో చేర్చుకోవాలని ఒత్తిడి తేవడంపై ఎస్వోలు మానసిక ఆవేదనకు గురవుతున్నారు. పిల్లలను ఎక్కువగా చేర్చుకుంటే మెనూ మారుతుందని ఇతర సదుపాల కల్పనలో నిర్లక్ష్యం పేరుతో ఉన్నతాధికారులు తనిఖీ నిర్వహించి విధుల్లో ఉన్న ఎస్వోలు వారి సిబ్బందిపై చర్యలు తీసుకోవడం కాకుండా సర్వీస్ నుంచి తొలగించడంపై చర్చ జరుగుతుంది.వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోగా ఉన్న నిధులతో సర్దుబాటు చేసి సౌకర్యాలు కల్పిస్తున్న అధికారులు తమపై చర్యలు తీసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ అభిలాష అభినందనలతో పాటు అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్ సులోమికరణతో పాటు మండల స్థాయి అధికారులు కూడా కేజీబీవీలను తని ఖీ చేసి పడలెత్తిస్తున్నంతో విధులు నిర్వహిం చే సిబ్బంది ప్రతిరోజూ కత్తి మీద స్వాముల డ్యూటీ చేయవలసి ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులు విద్యార్థుల సంఖ్య కనుగుణంగా అదనపు వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు

# కలిగి ఉండాలి : ఎస్సై చిరంజీవి




**నాగారం, ఫిబ్రవరి 26 :**

నాగారం మండల కేంద్రంలో గురువారం అరైవ్‌బిఅలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా మండల పరిధి జనగామ–సూర్యాపేట రహదారిపై స్థానిక ఎస్ఐ చిరంజీవి వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనదారులకు స్థానిక ప్రజలకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తలు పాటించడం వల్లనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని తెలిపారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదు మద్యం సేవించి వాహనాలు నడపకూడదు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అలాగే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.

ప్రతి వాహనానికి అన్ని రకాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

# అసంపూర్ణంగానే సింగరేణి క్వార్టర్ల పట్టాలు

**అదిలాబాద్**

బెల్లంపల్లిలో పురాతన సింగరేణి క్వార్టర్ల పట్టాల ప్రక్రియ అసంపూర్ణంగానే మిగిలిపోయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో బెల్లంపల్లిలోని బొగ్గు గనులతో వెలసిన తొలితరం సింగరేణి క్వార్టర్లకు పట్టాలిచ్చా రు. 4500 క్వార్టర్లను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. దీంతో ఈ క్వార్టర్లు రెవెన్యూ ఆధీనంలోకి మారిపోయా యి. పట్టాల అందజేత గత ఎన్నికల ముం దు మొదలైంది. దీంతో అసంపూర్ణంగానే ఈ ప్రక్రియ ఆగిపోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరాక బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన గడ్డం వినోద్ పట్టాల ప్రక్రియను పూర్తి చేస్తానని చెప్పారు. అయితే ఆయన హాయం లో కూడా పట్టాల నమోదు కొంతమేరకు చేపట్టి పూర్తి చేయలేకపోయారు. దీంతో పట్టాల వ్యవహారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే చందంగా ఉండిపోయింది. పట్టాల ప్రక్రియ పరిపూర్తి కాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోసారి పట్టాల ప్రక్రియను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సింగరేణి యజమాన్యం సరెండర్ చేసిన సింగరేణి క్వార్టర్లకు పట్టాలు పూర్తిస్థాయిలో ఇవ్వాలి. కానీ మధ్యలోనే వాటికి ఎగనామం పెట్టడంతో ఇళ్ల పట్టాల సమస్య అపరిష్కృతంగా మిగిలిపోయింది.

సింగరేణి క్వార్టర్లు సొంతం కావడంతో కార్మి కుల్లో ఎనలేని ఆనందం వ్యక్తం అవుతున్నది. ఇదే తరుణంలో అసంపూర్ణంగా మిగి లిపోవడంతో పట్టాలు చేతికందక మిగితా కార్మికులు బాధను కూడా వ్యక్తం చేస్తున్నా రు. ప్రకటించిన నివాస పట్టాలు యావత్ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందకుండా నే ముగించారు. మరో దఫా పట్టాల నిర్వహణను చేపడతారని ఎదురుచూస్తున్నారు. పూర్తిస్థాయిలో పట్టాలను చేపట్టకుండా మ ధ్యంతరంగా ముగించడం పట్ల లబ్ధిదారులు తెగ బాధపడి పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పెండింగ్‌లో ఉన్న పట్టాల వైపు దృ ష్టి పెట్టాలని కోరుతున్నారు. పట్టాలు పొం దని కార్మికులు విద్యుత్ కనెక్షన్ తీసుకునే సౌకర్యాన్ని కోల్పోతున్నారు. ఇప్పటివరకూ సింగరేణి సంస్థ నుంచి పొందు తున్న విద్యు త్ సదుపాయం ఎంతకాలం ఉంటుందో తెలియదు. ఎంతకాలం సింగరేణి విద్యుత్తు ఉంటుందో? ఎప్పుడు తొలగిస్తారో ఆందోళనలో కార్మికులు కాలం వెళ్లదీస్తున్నారు.ఇళ్ల పట్టాలకు నోచుకోని సింగరేణి కార్మికులకు ప్రత్యామ్నాయ విద్యుత్ సదుపాయం అందని ద్రాక్షగా మారింది. సింగరేణి నుంచి అప్పగించిన క్వార్టర్లకు పట్టాల ఘట్టం పరిపూర్తి కాలేదు. సింగరేణి కాలనీలో ప్రభుత్వ విద్యుత్తు సదుపాయం కల్పన కూడా ఇంకా పూర్తి కాలేదు. కొన్ని కాలనీలో విద్యుత్ స్తం భాలు వేసి వైరింగ్ చేశారు. మరి కొన్ని బస్తీ ల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాట్ల పనులే సాగుతున్నాయి. విద్యుత్ పనులు పాక్షికంగా జరి గాయి. పట్టాలు పొందని ఎంతోమంది లబ్ధిదారులు విద్యుత్తు సదుపాయాన్ని పొందలే కపోతారు. ఈ విషయాన్ని అధికారులు, ఎమ్మెల్యే తక్షణమే పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నారు. సగానికి పైగానే సింగరే ణి క్వార్టర్లకు పట్టాలు పూర్తికాలేదు.పెండింగ్‌లో ఉన్న పట్టాల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. పట్టా లు కోసం మరోసారి అవకాశం ఇవ్వాలన్న ప్రజల విన్నపాలను లెక్కలోకి తీసుకోవాలి. ఇంతకు పూర్వం లబ్ధిదారుల్లో పట్టాల కోసం చేసుకున్న అప్లికేషన్లో చాలా వరకు సాంకేతిక కారణాల వల్ల రిజెక్ట్ అయ్యాయనీ వాపోతున్నారు. దీంతో ఇచ్చిన గడువులో నిర్ణీత కాలంలో పట్టాలు చేతికి రాకుండా పోయా యి. మెజార్టీగా తగినంత సమయం వెచ్చించకపోవడం వల్లనే లబ్ధిదారుడి చేతికి పట్టా అందలేకుండా పోయిందన్న వాదనలు ఉన్నాయి.ఈ రకంగా పట్టాల సమస్య బెల్లంపల్లిలో అసంపూర్ణంగా మిగిలిపోయింది. లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే మరోసారి పట్టాల ప్రక్రియను చేపట్టాల్సిన అవ స రం ఎంతైనా ఉన్నది. ప్రజల కోసం, ప్రకటించిన ఇళ్ల పట్టాల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పట్టాలకు అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపైనే ఉంది. ఇలా జరగ ని పక్షంలో వందలాది మంది ఇళ్లపట్టాలను కోల్పోవల్సివస్తుందనీ వాపోతున్నారు. మొక్కుబడిగా గత ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మె ల్యే పట్టాల అందజేతను హడావిడిగా కొనసాగించారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. దాని ఫలితంగానే పెండిం గ్లో పెద్ద ఎత్తున పట్టాలు మిగిలిపోయాయ న్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి ఒక్కరికీ పట్టాలు చేతికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఎంతైనా ఉందన్న విషయాన్ని గుర్తించాలని కోరుతున్నారు.

## మీ సేవలో మరిన్ని సేవలు

**హైదరాబాద్**

తెలంగాణ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. మీసేవా ద్వారా మరో రెండు సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మ్యారేజ్ సర్టిఫికేట్ తో పాటు మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ ను మీసేవా ద్వారా పొందే అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ సర్కార్ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో మీ–సేవా కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్‌తో పాటు భూముల మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. జూన్ 30వ తేదీ నుంచే ఈ 2 కొత్త సేవల కోసం స్లాట్ బుకింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. గతంలో మ్యారేజీ సర్టిఫికెట్ ను సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్దకు వెళ్లి అప్లికేషన్ చేసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ సమస్య లేకుండా నేరుగా మీసేవా ద్వారానే అప్లయ్ చేసుకోవచ్చు.తాజా సేవల్లో భాగంగా%౫%. మ్యారేజ్ సర్టిఫికేట్ పొందడానికి రూ. 200 రుసుముతో మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఆ తర్వాత వధూ వరుల మ్యారేజీ ఫోటోలు, ఆధార్ కార్డులు, వయస్సు ధ్రువీకరణ పత్రాలు, ముగ్గురు సాక్షుల ఆధార్ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలన్నీ అప్‌లోడ్ చేసి వాటిని పరిశీలించిన తర్వాత అధికారులు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు.మరోవైపు ల్యాండ్ మార్కెట్ వాల్యూకి సంబంధించిన సేవలను కూడా మీసేవా ద్వారా పొందవచ్చు. దరఖాస్తులో జిల్లా, గ్రామం వంటి వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను సంబంధిత సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం 24 గంటల్లోనే పరిశీలించి మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు.మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్లు మీసేవాలో అందుబాటులోకి రావటంతో రియల్ ఎస్టేట్ తో పాటు క్రయవిక్రయాలు జరిపే వారికి సులభంగా ఈ ధ్రువపత్రాన్ని పొందే అవకాశం లభించినట్లు అయింది.ఇప్పటికే మీసేవా ద్వారా పలు సేవలు అందుబాటులో ఉన్న సంగతి తెలిసిందే.తాజాగా వచ్చిన ఈ రెండు కొత్త సేవలతో ప్రజలకు మరింత లబ్ధి చేకూరనుంది.

## 60 దేశాల్లో సిగాచీ పరిశ్రమ

**మెదక్**

హైదరాబాద్ శివారులోని పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫ్యాక్టరీలో ఏం జరిగింది? ఘటన వెనుక మానవ తప్పిదమే కారణమా? ఆ కంపెనీ ఓనర్ హైదరాబాద్‌లో ఉన్నారా? కేవలం సెబీకి సమాచారం ఇవ్వడం వెనుక అసలు కథేంటి? ఘటన జరిగి మూడు రోజులైనా ఎందుకు స్పందించలేదు? ప్రమాదంలో ఆపరేషన్స్ వ్యవహారాలు చూస్తున్న వ్యక్తి ఉన్నారా? అందుకే మేనేజ్‌మెంట్ సైలెంట్‌గా ఉందా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. హైదరాబాద్‌లోని సిగాచి పరిశ్రమలో మూడు రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. ఈ కంపెనీని స్థాపించిన వ్యక్తి నేవీ అధికారి. ఆయన నార్త్ ఇండియాకు చెందినవారు. రిటైర్‌మెంట్ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కంపెనీ వ్యవహారాలను ఓ వ్యక్తికి అప్పగించారట. ఘటనకు ముందు అతడు ఫ్యాక్టరీకి వచ్చినట్టు తెలుస్తోంది. ఆఫీసులోకి వెళ్తున్న సమయంలో భారీ ఎత్తున బ్లాస్ట్ సంభవిం చిందని అంటున్నారు. హైదరాబాద్ యూనిట్‌లో ఏం జరిగిందో యాజమాన్యానికి, సంబంధిత డైరెక్టర్లకు తెలీదని అంటున్నారు. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్టు అయ్యింది. ఘటన తర్వాత సెబీకి సమాచారం ఇచ్చింది. దురదృష్టకరమైన ఘటన జరిగిందని చెప్పుకొచ్చింది. అందుకు సంబంధించిన ఎలాంటి కారణాలు వివరించలేదు. ఎంతమంది చనిపోయారనేది చెప్పలేదు. 90 రోజులపాటు ప్లాంట్ ఉత్పత్తి నిలిచి వేస్తున్నట్లు ప్రస్తావించిందని తెలుస్తోంది. ఫుల్ ఇన్సూరెన్స్ ప్లాంట్ అని చెబుతూనే, పెట్టుబడుదారులను కన్విన్స్ చేసే ప్రయత్నం చేసింది. గడిచిన రెండురోజుల్లో 11 శాతం ఆ కంపెనీ షేర్లు నష్టపోయాయి. ఘటన తర్వాత ఫీల్డ్‌లో ఎవరూ కనిపించలేదు. ఈ కంపెనీకి రబీంద్ర ప్రసాద్ సిన్హా ఛైర్మన్ కాగా, అమిత్ రాజ్ సిన్హా సీఈవో, డైరెక్టర్లు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫార్మా కంపెనీలో కీలకమైంది మైక్రో క్రిస్టల్ సెల్యూలోస్. చెట్ల నుంచి తీసినవాటితో తెల్లటి పొడి తయారు చేస్తారు. మనం తీసుకునే టాబ్లెట్ చుట్టూ ఉండే తెల్లటి పొడి. ఆ మెటీరియల్ ఆ కంపెనీలో మేకింగ్ జరుగుతోంది. గడిచిన రెండేళ్లుగా ఆ కంపెనీకి దేశ, విదేశాలను భారీగా ఆర్డర్లు వచ్చాయి. ఆ కంపెనీ కార్యలపాలు 62 దేశాలతో కొనసాగుతున్నాయి. ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తున్నారు. డ్రైయర్ యూనిట్‌లో పేలుడుసంభవించడంతో దాని ప్రభావం హెయిర్ హ్యాండ్లింగ్ యూనిట్‌పై పడిందని అంచనా వేస్తున్నారు. చివరకు మూడు అంతస్తుల భవనం నేలమట్టం అయ్యింది. హెయిర్ హ్యాండ్లింగ్‌లో యూనిట్‌ను తరచుగా తనిఖీలు చేపట్టాలి. ఆర్డర్లు ఎక్కువగా ఉండడంతో తనిఖీల విషయాన్ని పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. తనిఖీ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు, ప్రతీ నెల వెళ్లి చేతులు తడుపుకుని రావడం చేస్తున్నారన్న వాదన మరోవైపు బలంగా వినిపిస్తోంది. గుజరాత్‌లో ఆ కంపెనీకి ఉన్న రెండు యూనిట్లను విస్తరించారు. హైదరాబాద్ యూనిట్ విషయానికొస్తే 6400 మెట్రిక్ టన్నులసామర్థ్యం ఉందని అంటున్నారు. అధికంగా ఉత్పత్తికి ప్లాన్ చేసి ఇబ్బందులు తలెత్తినట్టు చెబుతున్నారు. మరోవైపు సిగాచి కంపెనీ రియాక్ట్ అయ్యింది. 40 మంది మృతి చెందినట్టు తెలిపింది.33 మందికి గాయాలు అయినట్టు వెల్లడించింది. మృతుల కుటుంబాలకుకోటి చొప్పున నష్టపరిహారం ఇవ్వనుంది. బాధిత కుటుంబా లకు అండగా ఉంటామని కంపెనీ సెక్రటరీ వివేక్‌కుమార్ తెలిపారు.

## వృద్ధులందరికీ ఒకే పింఛన్ అవసరం

మలి వయసులో జీవితం సాఫీగా గడవాలంటే పింఛన్ చాలా ముఖ్యం. మన దేశ పింఛన్ ఆస్తులు చాలా స్వల్పంగా ఉన్నాయని 2025%–%26 ఆర్థిక సర్వే పేర్కొంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో ఆయా దేశాల జీడీపీల్లో 80 శాతంగా పింఛన్ ఆస్తులు ఉన్నాయి. కానీ మన దేశ జీడీపీలో 17 శాతం మాత్రమే ఉన్నాయని తాజా ఆర్థిక సర్వే తెలిపింది. నేడు 12 శాతం ఉద్యోగులకు మాత్రమే ఫార్మల్ పింఛన్ కవరేజీ ఉంది, అది కూడా అసమతుల్యంగా. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సంఘటిత రంగ ఉద్యోగులకు పలు రకాల పింఛన్ స్కీంలు అందుబాటులో ఉన్నాయి. అసంఘటిత రంగానికి వస్తే జాతీయ పింఛన్ విధానం, అటల్ పెన్షన్ యోజనలు మాత్రమే ఉన్నాయి. వీటిలో కూడా స్వచ్ఛందంగా చేరే వారికే పింఛన్ లభిస్తుంది. ఈ రెండు స్కీంల ద్వారా దేశ జనాభాలోని కేవలం 5.3 శాతం మందే లబ్ధి పొందుతున్నారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో పింఛన్ సార్వత్రికంగా అమలవుతున్నది. జపాన్‌లో 20%–%59 మధ్య వయసు పౌరులందరూ పింఛన్ కోసం ఫ్లాట్ రేట్ కంట్రిబ్యూషన్ స్కీములో తప్పనిసరిగా చేరాలి.

# పులిని బతకనివ్వండి!



రక్తం మరిగిన పులి.. క్రూరంగా ప్రవర్తిస్తున్న పులి.. మనుషుల వెంట పడుతున్న పులి.. పశువులను చంపుతున్న పులి.. ప్రమాదకారిగా మారిన పులి... ఇలా రకరకాల పదాలు మనకీమధ్య సోషల్ మీడియాలో బాగా వినిపిస్తున్నాయి. ఈ పదాల వెనక ఎంత వాస్తవం ఉంది? ఒక కుక్కను చంపాలనుకున్నప్పుడు దాన్ని పిచ్చిదని ముద్ర వేస్తే చంపడం సులభమవుతుంది. పెద్దపులి పరిస్థితి కూడా ఇలాగే తయారైందనిపిస్తున్నది. వాటి ఆవాసాలు ధ్వంసమైపోయి అడివంటూ మిగలకపోయేసరికి దిక్కుతోచక వందల కిలోమీటర్లు నడిచి, తలదాచుకునే చోటు కోసం వెతుక్కుంటూ వస్తున్నాయి. తినడానికి తిండి లేక కాలే కడుపుతో అడవిని వెతుక్కుంటూ గ్రామాల వైపు నడిచి వస్తున్నాయి. వాటి ప్రయాణం మధ్యలో తగిలే జనావాసాలు, పంట పొలాలు, మానవ సంచారం... వాటిని మరింత ఆందోళనకు, భయానికి గురిచేస్తున్నాయి. మనిషి శాకాహారం తినగలిగి కూడా రోజూ కోట్ల కొద్దీ కోళ్లు, మేకలను తన ఆహారం కోసం హతమారుస్తున్నాడు. మాంసాహార జీవి అయిన పెద్దపులి మాత్రం ఏం చేస్తుంది?! ఆకలి తీర్చుకోవడానికి, తనకు ఎదురైన జంతువులను వేటాడుతున్నది. తిరిగి తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నది. మనిషి తనకు హఠాత్తుగా ఎదురుపడితేనో లేదా తనకు హాని చేయజూస్తేనో ఆత్మరక్షణార్థం ఎదురు దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నది. రోజురోజుకూ అటవీ విస్తీర్ణం తగ్గిపోతుంటే, అడవులన్నీ పోడుగా మారిపోతుంటే, వేటగాళ్లు అడవిలో ఉచ్చులు పెట్టి విచ్చలవిడిగా అటవీ ప్రాణుల్ని చంపి తింటుంటే పులులకు తినడానికి తిండి లేక సంచారం మొదలుపెట్టాయి. ఆహార పిరమిడ్‌లో పై భాగంలో పులి ఉంటుంది, అది బతికితేనే అడవి చల్లగా ఉంటుంది, అడవిలో సమతుల్యత ఉంటుంది... పర్యావరణం నిలబడుతుంది. అలాంటి అడవుల్ని రోజురోజుకూ ధ్వంసం చేస్తూ కొంత మంది ఆ భూముల్ని ఆక్రమిస్తుంటే ఒక మంత్రేమో, ఆ భూములకు పట్టాలిస్తాను అంటాడు! అటవీ శాఖ మంత్రేమో-- అడవులు నరక వద్దంటాడు. ఒకే ప్రభుత్వంలో ద్వంద్వ వైఖరి ఇది. మనం తరచూ చూస్తున్న చోద్యమే! మహారాష్ట్రలోని తడోబా, ముఖ్యంగా తిప్పేశ్వర్ అటవీ ప్రాంతాల వరకు మనం వెళ్లి చూడగలిగితే అక్కడ పెరుగుతున్న రిసార్టులతో పాటు గ్రామాలకు గ్రామాలే అడవిని ఆక్రమిస్తున్న వైనం మనకు కనిపిస్తుంది. తిప్పేశ్వర్ కేవలం 150 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న చిన్న అడవి. అక్కడ ఈ పెద్దపులులు తలదాచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. నానాటికీ కుంచించుకుపోతున్న అడవితో వాటికి నిలువనీడ లేక ప్రాదేశిక తగాదాలతో వాటిలో అవి పోరాటాలు చేసి, ఓడిన పులులు తాము తల దాచుకునే స్థలం కోసం వలసబాట పడుతున్నాయి. వందల కిలోమీటర్లు ప్రయాణించినా అవి బతకడానికి అడవంటూ మిగిలితే కదా! ఒక పులి 600 కిలోమీటర్లు ప్రయాణించి రాజమండ్రి పరిసరాలకు చేరుకున్న వైనం మీరు వినే ఉంటారు! సురక్షితంగా మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఆ పులిని విశాఖ జూకు తరలించిన విషయం విని సంతోషించాను. ఎందుకంటే దాన్ని రక్తం మరిగిన పులి అనో.. ప్రమాదకారి అనో ముద్ర వేసి చంపలేదు. ఇప్పుడు పడుతున్న ఆందోళన అంతా జనగామ, సిద్దిపేట ప్రాంతాల్లో తిరుగుతున్న పులి గురించి. దానినే ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో ప్రమాదకారి అని, రక్తం మరిగిన పులి అని రకరకాలుగా ఆకతాయితనంతో దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకసారి ఆ పులిని ప్రమాదకారిగానో లేదా మనుషుల్ని తినేదిగానో ముద్ర వేస్తే దాని కథ ముగిసిపోయినట్టే! మత్తు తూటాతో నిద్రపుచ్చి పెద్దపులిని సంరక్షించాల్సిన చేతులే, దాన్ని పట్టుకోవడం మా వల్ల కాదు అని చేతులెత్తేస్తే... రేపు జరగబోయేది ఇదే! ఈ మధ్య మహారాష్ట్ర అసెంబ్లీలోనైతే ఒక మంత్రి- చిరుత పులి వేషంలో వచ్చి, 'అవి జన జీవనానికి ఆటంకం కలిగిస్తున్నాయి, వాటిని చంపేయండి' అని బహిరంగంగా అనడం ఆందోళనకరం. నిజంగా వాటిపై ఏదో ఒక ముద్ర వేసి చంపే హక్కు మనిషికి ఉందా? ఈ భూమిపై ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా బతికే హక్కు ఉంది. కానీ మనిషి ఏదో ఒక ముద్ర వేసి వాటిని చంపజూడడం ఎంతవరకు న్యాయం? వాటి నోటికాడి కూడు లాగేసుకుంటూ వాటి ఆవాసాలను ధ్వంసం చేశాక ఆ అసహాయ జీవులు మాత్రం ఏం చేస్తాయి? వీధి కుక్కలు, కోతుల గురించి మాట్లాడే జంతు ప్రేమికుల గొంతు, పులి పట్ల ఎందుకు మూగబోయింది? కుక్కలు, కోతులు మాత్రమే జంతువులా? మనిషి వల్ల రోజూ అనేక రకాల జీవజాతులు శాశ్వతంగా కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పులి ఠీవీకి, రాజసానికి, అందమైన మేని ఛాయకు పెట్టింది పేరు. అన్నిటికంటే ముఖ్యంగా స్వేచ్ఛకు ప్రతీక. దానిని జూలలో సంరక్షణ పేరిట బంధించకండి. స్వేచ్ఛగా అడవులలో తిరగనివ్వండి. పులి అడుగుల సవ్వడి వినిపించని అడవులు శ్మశానంతో సమానం. ఆ అందమైన జంతువును బతకనివ్వండి. అడవిని సంరక్షించాలని, జంతువుల్ని రక్షించాలని కలలు కని ఫారెస్ట్ ఆఫీసర్లుగా మారిన నిజాయితీ గల అటవీశాఖ ఉద్యోగులకు ఆయుధాలు ఇవ్వండి, అడవుల విస్తీర్ణాన్ని కాపాడండి. కవ్వాల్, నల్లమల అడవుల్లో పులిగర్జన వినిపించనీయండి!!

# అసోంలో హిమంత హాలాహలం

సోషల్ మీడియా వివేక రాహిత్య ప్రమాణాల ప్రకారం చూసినా భారతీయ జనతా పార్టీ అసోం శాఖ ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియో నాగరిక విలువల మరింత భ్రష్టత్వానికి అద్దం పట్టింది. ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే తొలగించివేసిన ఆ వీడియోలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఇద్దరు వ్యక్తుల (ఒకరు చిన్న టోపీ ధరించిన వ్యక్తి కాగా మరొకరు నిండు గడ్డంతో ఉన్న వ్యక్తి)పై ఎయిర్ రైఫిల్‌ను పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గురిపెట్టి ఉన్న దృశ్యం కనిపిస్తుంది. బంగ్లాదేశీ ముస్లిం వలసకారులకు వ్యతిరేకంగాను, అసోం ప్రజల అస్తిత్వాన్ని కాపాడడమే లక్ష్యంగా ఆ వీడియోను రూపొందించినట్టు చెబుతున్నారు. అయితే అందులోని హింసాత్మక మతతత్వ దృశ్యాలను గమనిస్తే అంతకంటే కక్షపూరిత ప్రవర్తన మరొకటి ఉండదని స్పష్టమవుతుంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన నాయకుడు ముస్లింలపై తుపాకీ గురిపెట్టడమనేది రాజ్యాంగ బాధ్యతల ఉల్లంఘనకు ఒక భయంకర ఉదాహరణ. జిత్తులమారి నాయకుడు అయిన హిమంత అటువంటి వీడియో ఉన్న విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. ఆయన వాదాన్ని అంగీకరించేవారు బహుశా ఎవరూ ఉండరు. బీజేపీ అసోం విభాగం స్వయంగా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసిన వీడియో అది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియోను తొలగించే సమయానికి దాన్ని పదిలక్షల మందికి పైగా వీక్షించారు. హిమంత రాజకీయ వైఖరులు తెలిసినవారు ఆ వీడియో గురించి ఆశ్చర్యపోరు. ఇప్పటికి చాలా నెలలుగా 'మియా' (అసోంలో బెంగాలీ మాట్లాడే ముస్లింల గురించి మొరటుగా ప్రస్తావించే పదమది)లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఒక విషపూరిత ప్రచారానికి హిమంత నాయకత్వం వహిస్తున్నారు. ఆర్థిక కార్యకలాపాల నుంచి 'మియా'లను బహిష్కరించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. దుకాణదారులు, కూరగాయల విక్రేతలు, ఆటో రిక్షా డ్రైవర్లు మొదలైన వారందరినీ ఆర్థిక జీవనం నుంచి బహిష్కరించాలని ఆయన నిక్కచ్చిగా చెబుతున్నారు. ఇటువంటి వైఖరిని అనుసరిస్తున్నందుకు ఆయనేమీ విచారం వ్యక్తం చేయలేదు. ఎటువంటి సంజాయిషీలు ఇవ్వలేదు. అసోం సాంస్కృతిక--నాగరికతా విలువలను సంరక్షించుకునేందుకు 'మియా'ల బహిష్కరణ తప్పనిసరి అని ఆయన గట్టిగా వాదిస్తున్నారు. ముస్లింలను నిందిస్తూ తాను నిరంతరమూ చేస్తోన్న వ్యాఖ్యలు, ప్రకటనలు మొదలైనవి ఎన్నికలలో లబ్ధి చేకూరుస్తాయని హిమంత విశ్వసిస్తున్నట్టుగా కనిపిస్తోంది. అధికార దుర్వినియోగంతో ముఖ్యమంత్రి, ఆయన కుటుంబమూ అపరిమితమైన ఆస్తులు సమకూర్చుకున్నారని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. హిమంత రెచ్చగొడుతున్న మతతత్వ భావోద్రేకాలు ఆ ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే కాకుండా, వారి మధ్య మతపరమైన విభేదాలనూ సృష్టిస్తున్నాయి. 'బయటి వ్యక్తి'పై ఆగ్రహం, అసహ్యం అసోం సామాజిక జీవన రంగాలలో దశాబ్దాల నుంచీ భాగంగా ఉంటూ వస్తోంది. తమ గడ్డపై తమ సంఖ్య తగ్గిపోతుండడం, బెంగాలీ భాష మాట్లాడేవారి సంఖ్య పెరిగిపోతూ, తమపై వారు ఆధిపత్యం చలాయించడాన్ని అస్సామీ భాష మాట్లాడే ప్రజలు సహజంగానే సహించలేకపోతున్నారు. వారి నిరసనలకు తననుతాను ఒక లౌడ్ స్పీకర్‌గా నిలుపుకోవడంలో హిమంత సఫలమయ్యారు. అసోం జనాభాలో ముస్లింలు 38 శాతం మంది ఉన్నారు. ఈ కారణంగా జనాభాపరమైన మార్పులు, అస్సామీ సంస్కృతి మనుగడకు ఎదురవుతున్న సవాళ్ల విషయమై నిజమైన, ఊహాత్మక భయాందోళనలను రెచ్చగొట్టడం చాలా సులువు. ఈ కారణంగానే సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్షమైన ఆ విద్వేషపూరిత వీడియో సందేశం తీవ్ర స్థాయిలో సమస్యాత్మకమైంది. అసోం వెలుపల విద్వేష ప్రసంగంగా పరిగణన అవుతున్నది అసోంలో మాత్రం ఆ గడ్డ ప్రజల చారిత్రక, భాషాపరమైన, సాంస్కృతిక, ఆర్థిక హక్కులను కాపాడేందుకు ఉద్దేశించినది అవుతున్నది. ప్రస్తావిత వీడియో మైనారిటీలకు వ్యతిరేకంగా ఆగ్రహాన్ని రెచ్చగొట్టేదిగా కాకుండా నిత్య జీవితంలో రోజువారీ అనుభవాల ఆధారంగా ఏర్పడే రాజకీయ అవగాహనను ప్రతిబింబించేదిగా సమర్థనీయమవుతున్నది. 2002లో గుజరాత్ అల్లర్లను గుజరాతీ అస్మిత (ఆత్మగౌరవం)ను రక్షించేందుకు చెలరేగినవిగా అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ సమర్థించారు. ఇప్పుడు అసోం పరిణామాలలోనూ అటువంటి వైఖరే వ్యక్తమవుతోంది. అస్సామీ భాషా సంస్కృతులను సంరక్షించేందుకు రాజకీయ స్థాయిలో జరుగుతున్న ప్రయత్నాలలో భాగమే ఆ పరిణామాలు. మరి ఆ వివాదాస్పద వీడియో వ్యవహారంపై బీజేపీ జాతీయ నాయకత్వం మౌనం వహించడంలో ఆశ్చర్యమేమీ లేదు. అంతర్జాతీయంగా మద్దతు పొందేందుకు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే నినాదం ఉపయోగపడవచ్చుగానీ ఎన్నికలు జరగనున్న అసోంలో రాజకీయ లబ్ధిని సమకూర్చుకునేందుకే మతతత్వ భావోద్రేకాలను రెచ్చగొట్టడం అనివార్యమవుతోంది. కనుకనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అసోంను సందర్శించిన ప్రతిసారీ 'అక్రమ చొరబాటుదారుల' గురించి ఆ రాష్ట్ర ప్రజలను హెచ్చరిస్తూ ఉంటారు. అంతర్జాతీయ సరిహద్దుల వద్ద కాపలా ఉండేది కేంద్ర బలగాలే అన్న వాస్తవాన్ని బీజేపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తారు. లౌకికవాద రాజకీయ నాయకులు సైతం మెజారిటీవాద రాజకీయాల ప్రాబల్యానికి తలొగ్గక తప్పలేదు.

# సింథటిక్ పామాయిల్‌తో ఆధ్యాత్మిక దాడి!



దేశవ్యాప్తంగా కోట్లాది హిందువుల విశ్వాసానికి చిహ్నమైన తిరుమల లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తూ భక్తుల నమ్మకాలపై, వైసీపీ పాలనలో వ్యవస్థీకృతంగా దాడి చేశారు. ఆ దోపిడీ విలువ రూ. 250 కోట్లు అని సీబీఐ తేల్చింది. ఇది కేవలం ఆర్థిక అవినీతి మాత్రమే కాదు, లడ్డూపై ఆధ్యాత్మిక దాడి. భక్తులు శ్రీవారి ఆశీర్వాదంగా భావించే లడ్డూలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి స్థానంలో పామాయిల్, పారిశ్రామిక రసాయన మిశ్రమాలతో భక్తులను వంచించారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై ఈ దాడులు ఏమరుపాటున జరిగినవి కావు. నాలుగు సంవత్సరాల పాటు అప్పటి దేవస్థానం ఈవో, చైర్మన్లకు పూర్తిగా తెలిసే జరిగాయి. జూన్ 2024లో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం లడ్డూ నాణ్యతపై గత నాలుగేళ్లుగా పేరు కుపోయిన ఫిర్యాదులను పరిష్క రించడానికి గుజరాత్‌లోని ఆనంద్ లో ఉన్న నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ) ద్వారా పరీక్షలను నిర్వహించాలని ఆదేశిం చింది. సేకరించిన నమూ నాల ఆధారంగా ఎన్డీడీబీ- సీఏఎల్ఎఫ్ లేబొరేటరీ ఇచ్చిన నివేదిక దేశవ్యా ప్తంగా దిగ్భ్రాంతిని కలిగించింది. స్వచ్ఛతకు కీలక ప్రమాణమైన 'ఎస్-వాల్యూస్'లో భారీ వ్యత్యాసాలు వచ్చాయి. స్వచ్ఛమైన పాల కొవ్వులో ఈ 'ఎస్' విలువ 98.05 నుంచి 104.32 పరిధిలో ఉండాలి, అయితే ఎన్డీడీబీకి టీటీడీ పంపించిన నమూనాలలో ఇది 19.72గా మాత్రమే ఉంది. ఎన్డీడీబీ విశ్లేషణలో, పాలలో ఉండే కొవ్వు కాకుండా, ఇతర కొవ్వు పదార్థాలు కలిశాయని, నెయ్యిలో జంతువుల కొవ్వు అంటే బీఫ్ టాలో (ఎద్దు కొవ్వు), లార్డ్ (పంది కొవ్వు), చేప నూనెతో పాటు సోయాబీన్, సన్‌ఫ్లవర్, పత్తి గింజల నూనె వంటి కూరగాయల నూనెలు ఉండవచ్చని ప్రాథమికంగా సూచించింది. దేశవ్యాప్తంగా వచ్చిన నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సెప్టెంబర్ 2024లో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేశారు. దీనిపై వైసీపీ హయాంలో టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్ళారు. కోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బలపరుస్తూ, ఆంధ్రప్ర దేశ్ పోలీసులతో పాటుగా, సీబీఐ అధికారులతో కూడిన స్వతంత్ర విచారణకు ఆదేశించింది. ఈ సిట్ విచారణ ప్రారంభంలోనే అసలు నాలుగేళ్ల పాటు లడ్డూ తయారీలో వాడింది నెయ్యే కాదు, 'నెయ్యి' అనే పామాయిల్ కాక్టెయిల్ కెమికల్ మిశ్రమం అనే దిగ్భ్రాంతి కరమైన వాస్తవం బయటపడింది. సిట్ తన విచారణలో భాగంగా తిరిగి మరోసారి గుజరాత్ ఎన్డీడీబీతో పాటు హర్యానాకు చెందిన ఐసీఏఆర్-ఎన్డీఆర్ఐకి కూడా నెయ్యి శాంపిల్స్ పంపించి పరిశోధన చేయించింది. దీంతో ఆధ్యాత్మిక అరాచకాలన్నీ బయట పడ్డాయి. వైసీపీ ప్రభుత్వ హయా ంలో ఏర్పాటైన బోర్డు కనుసన్న లలోనే ఉత్తర భారతానికి చెందిన కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చి దేవస్థానం కొనుగోలు చేసిన నెయ్యి, అసలు నెయ్యే కాదని, అది రసాయనికంగా రూపొందించిన ఒక సింథటిక్ ఉత్పత్తి అని సిట్ నిర్ధారించింది. ఆవు నెయ్యి లక్షణాలను అనుసరించడానికి సరఫరాదారులు నెయ్యికి సహజంగా ఉండే మెరిసే రంగును అద్దడానికి బీటా-కెరోటిన్ అనే కెమికల్‌ను, నెయ్యి స్వచ్ఛత పరీక్షలలో పట్టుబడకుండా తప్పించుకోవడానికి ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్స్ అనే రసాయనాన్ని, కొవ్వు లాగా చూపించడానికి కొరియా దేశం నుంచి దిగుమతి చేసుకున్న మోనోగ్లిజరైడ్లను వాడారు. ఇంకా లాక్టిక్ యాసిడ్, శానిటేషన్ కెమికల్స్‌లో వాడే లంగర్ అనే యాసిడ్ తదితరాలను వాడి, అది నెయ్యి అని భ్రమింపజేశారు. సిట్ తన దర్యాప్తులో భాగంగా రెండు సంస్థల ప్రయోగశాలల నుంచి పొందిన నివేదికల ప్రకారం- అప్పటికే ఒకసారి పరీక్ష చేసి జంతు కొవ్వు ఉన్నదని చెప్పిన ఎన్డీడీబీ-కాఫ్ ల్యాబ్ తన రెండో నివేదికలో- ఆ నెయ్యి, పామాయిల్, పామ్ స్టియరిన్, పామ్ కెర్నల్ నూనెల మిశ్రమమని, అందులో పాల కొవ్వు దాదాపు లేదని సూచించింది. అయితే కొలెస్ట్రాల్ లేకపోవడం వల్ల జంతువుల కొవ్వు ఉండే అవకాశం 'చాలా తక్కువ' అని, మోనోగ్లిజరైడ్లలో పది శాతం కంటే తక్కువ ఉన్న జంతువుల కొవ్వును లెక్కించడం సాధ్యం కాదని పేర్కొంది. ఐసీఏఆర్-ఎన్డీఆర్ఐ మాత్రం జంతువుల కొవ్వును పరీక్షించడానికి పీసీఆర్- ఆధారిత పద్ధతిని ఉపయోగించామని, పరీక్షించిన నాలుగు నమూనాలలో లార్డ్ (పంది కొవ్వు) కనిపించలేదని నివేదించింది. అయితే, ఇటువంటి విశ్లేషణ చేయడం తమకు ఇదే మొదటిసారి అని ఎన్డీఆర్ఐ తన నివేదికలో ఒప్పుకుంది. అంతే కాకుండా, రెండు సంస్థలు కూడా కనుగొన్న మోనోగ్లిజరైడ్లు మొక్కల కొవ్వు నుంచి వచ్చాయా లేదా జంతువుల నుంచి వచ్చాయా అనే విషయాన్ని సిట్ పేర్కొనలేదు. పామాయిల్ కెమికల్ మిశ్రమాలను నెయ్యి బదులు వాడడం, ఏదో ప్రమాదవశాత్తు జరిగింది కాదని, సరఫరాదారులను మార్చి, ఉద్దేశపూర్వకంగా లడ్డూ నాణ్యతను నీరుగార్చారని సిట్ వెల్లడించింది. లడ్డూల నాణ్యత మీద భక్తుల ఫిర్యాదులు ఎక్కువైపోగా 2022 మే నెలలో, సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, మైసూర్‌కు నెయ్యి నమూనాలను పంపింది. ఆ సంస్థ పరీక్షించి ఆ నెయ్యిలో పాలకు సంబంధించి కాకుండా ఇంకేవో కొవ్వు పదార్థాలు కనుగొ న్నామని, కూరగాయల నూనె కల్తీకి కొండ గుర్తు అయిన 'బీటా-సిటోస్టెరోల్' ఉండటాన్ని గుర్తిం చామని, హానికరమైన పదార్థాలు మిశ్రమంగా ఉన్నాయని తొలి నివేదిక ఇచ్చింది. అయినా ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు పట్టించుకోకుండా ఆ కంపెనీలకే అదనపు సరఫరా ఆర్డర్లు కొనసాగిం చారు. తిరుమల పవిత్రతను పునరుద్ధరించే పోరాటం ఇప్పుడు కేవలం పరిపాలనాపరమైన విషయం మాత్రమే కాదు, అది ఒక ఆధ్యాత్మిక పునరుద్ధరణ మిషన్.



## కాలంతో కలిసి ప్రయాణం

'వారణాసి' సినిమా గురించి దేశవ్యాప్తంగా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి రూపొందిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం జార్జియాలో షూటింగ్‌ను జరుపుకుంటున్నది. తాజాగా ఈ సినిమా కాన్సెప్ట్ గురించి చిత్ర కథానాయిక ప్రియాంక చోప్రా ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. హాలీవుడ్ చిత్రం 'ది బ్లఫ్' ప్రమోషన్స్‌లో పాల్గొంటున్న ఆమె 'వారణాసి' గురించి మాట్లాడింది. 'ఇదొక విజువల్ వండర్. కాలంతో పాటు ప్రయాణం చేస్తూ ప్రపంచాన్ని దర్శిస్తాం. ఈ కథలోని సాహసాలు మిమ్మల్ని అబ్బురపరుస్తాయి. మొత్తంగా గొప్ప సాహస ప్రయాణమిది. ఇప్పటికే 14 నెలలు షూటింగ్ చేశాం. మరో ఆరు నెలల షూటింగ్ బ్యాలెన్స్‌గా ఉంది' అని ప్రియాంక చోప్రా తెలిపింది. ఆమె మాటలతో సినిమా కాన్సెప్ట్‌పై మరింత స్పష్టత వచ్చిందని అభిమానులు అనుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ ఎపిసోడ్‌లో హీరో మహేష్‌బాబు..శ్రీరాముడి పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రపంచవ్యాప్తంగా 'వారణాసి' ప్రేక్షకుల ముందుకురానుంది.

## వచ్చేవన్నీ లాభాలే



'నిర్మాత పెట్టిన డబ్బు రికవరీ అయితేనే సినిమా విజయం సాధించినట్టు లెక్క. 'హే బలవంత్' సినిమా బ్రేక్ ఈవెన్ అయ్యింది. పెట్టిన ఖర్చు తిరిగొచ్చింది. పదికోట్ల బడ్జెట్‌తో సినిమాను నిర్మించాం. ఓటీటీ, శాటిలైట్, థియేటర్స్ కలెక్షన్స్ అన్నీ కలిసి మా పదికోట్లు మాకు తిరిగొచ్చాయి. ఇక వచ్చేవన్నీ లాభాలే. ఈ సినిమాను విడుదల చేసిన వ్యక్తిగా ధైర్యంగా చెబుతున్న మాట ఇది' అని చిత్రపంపిణీదారుడు వంశీ నందిపాటి చెప్పారు. సుహాస్, శివాని నాగారం జంటగా నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'హే బలవంత్'. గోపీ అచ్చెర దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి నిర్మాత. ఇటీవలే సినిమా విడుదలైంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా థాంక్యూ మీట్‌లో వంశీ నందిపాటి మాట్లాడారు. ఈ సినిమా విజయం సాధించిందంటూ హీరోహీరోయిన్లు సుహాస్, శివానీ నాగారం, నిర్మాత బి.నరేంద్రరెడ్డి, దర్శకుడు గోపీ అచ్చెర అనందం వెలిబుచ్చారు.

## హాయిగా నవ్వుకునేలా..!

'ఈ కథ వినగానే నచ్చేసింది. ఇది అందరికీ రిలేటయ్యే కథ. ముఖ్యంగా నాది మంచి పాత్ర. నా కేరక్టరైజేషన్‌ని ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు. ఇందులో హీరోయిన్ డామినేషన్ నా పాత్రకు సమస్యగా మారుతుంటుంది. అందులోంచి అద్భుతమైన ఫన్ జనరేటవుతూవుంటుంది. ఫ్యామిలీతో కలిసి హాయిగా నవ్వుకునే సినిమా ఇది' అని హీరో శ్రీవిష్ణు అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విష్ణు విన్యాసం'. నయన్‌సారిక కథానాయిక. యదునాథ్ మారుతీరావు దర్శకుడు. సుమంత్‌నాయుడు.జి నిర్మాత. శుక్రవారం(నేడు) సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో శ్రీవిష్ణు విలేకరులతో ముచ్చటించారు. 'ఇలాంటి పాత్ర చేయడం నాకిదే ప్రథమం. ఈ పాత్రకు కొన్ని రూల్సుంటాయి. నమ్మకాల్ని ఫాలో అయ్యే పాత్ర. పైగా లెక్చరర్. చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంటుంది. ఫస్టాఫ్ యూత్‌కీ, సెకండాఫ్ ఫ్యామిలీస్‌కీ కనెక్టవుతుంది. మారుతీరావు క్లారిటీ ఉన్న దర్శకుడు. తనకు ఎడిటింగ్‌పై గ్రిప్పుంది. అందుకే ఎక్కడా ల్యాగ్ లేకుండా అద్భుతంగా సినిమాను మలిచాడు. అనుభవం ఉన్న టెక్నీషియన్స్ పనిచేయడం కూడా సినిమాకు కలిసొచ్చింది' అని తెలిపారు. 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా 80శాతం పూర్తయిందని, అలాగే రామ్ అబ్బరాజుతో ఓ సినిమా, సితార సంస్థలో సన్నీ అనే కొత్త దర్శకుడితో మరో సినిమా చేస్తున్నానని శ్రీవిష్ణు చెప్పారు.

# విరోష్..పెళ్లి జోష్..


**అంగరంగ వైభవంగా విజయ్-రష్మిక వివాహం**

**'నా భర్తను పరిచయం చేస్తున్నా' అంటూ రష్మిక భావోద్వేగం**

**బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానంటూ విజయ్ ఆనందోత్సాహం**



విజయ్ దేవరకొండ, రష్మిక మందన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్ వేదికగా గురువారం అంగరంగ వైభవంగా జరిగిన కల్యాణంతో వెండితెర సూపర్‌హిట్ జోడీ.. మూడుముళ్ల బంధంలోకి ప్రవేశించింది. కొడవ, తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా వివాహం జరిగింది. 'గీతగోవిందం' చిత్రంతో వారిద్దరి ప్రణయ ప్రయాణం మొదలవగా, 'డియర్ కామ్రేడ్' సినిమాతో వారి ప్రేమ హాట్‌టాపిక్‌గా మారింది. ఏడేండ్ల దోబూచులాటకు తెరదించుతూ విజయ్, రష్మిక తమ బంధాన్ని ప్రపంచానికి పరిచయం చేసుకున్నారు. పెండ్లి ఫొటోలను పంచుకుంటూ 'ప్రాణస్నేహితురాలినే నా భార్యగా చేసుకున్నా' అని విజయ్ ట్వీట్ చేయగా.. 'నా భర్త మిస్టర్ విజయ్ దేవరకొండ' అని రష్మిక పోస్టు చేశారు. 'గీత గోవిందం' వారిద్దరి ప్రణయానికి శ్రీకారం చుట్టింది. అష్టపదుల సాక్షిగా చిగురించిన వలపు బంధం దినదిన ప్రవర్ధమానమై సప్తపదుల వైపు నడిపించింది. వెండితెర సూపర్‌హిట్ జోడీ నిజ జీవితంలో మూడుముళ్ల బంధంతో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. అగ్ర తారలు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న (విరోష్) వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గురువారం ఉదయం 10:10 గంటలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడుముళ్లు వేశారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ పెళ్లి వేడుకకు రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్ రిసార్ట్స్ వేదికగా నిలిచింది. రెండు కుటుంబాల సంస్కృతులు, సంప్రదాయాల కలయికగా పెళ్లి ఘట్టాలను నిర్వహించారు. తొలుత తెలుగు సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిపించారు. సాయంత్రం నాలుగు గంటలకు కర్ణాటక కొడవ సంప్రదాయంలో పెళ్లి తంతుని నిర్వహించారు. వివాహానంతరం కొత్త జంటకు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. వివాహానంతరం విజయ్-రష్మిక మందన్న సోషల్‌మీడియాలో పెళ్లి ఫొటోలను పంచుకున్నారు. 'మీకు నా భర్తను పరిచయం చేస్తున్నా.. మిస్టర్ విజయ్ దేవరకొండ' అంటూ రష్మిక మందన్న ఎమోషనల్ పోస్ట్‌ని షేర్ చేసింది. 'విజయ్..నాకు జీవితంలో నిజమైన ప్రేమను పరిచయం చేసిన వ్యక్తి. ప్రశాంతత ఎలా ఉంటుందో నాకు చూపించిన వ్యక్తి. నిర్మొహమాటంగా





నేను వ్యక్తం చేసే భావాలకు ఎప్పుడూ అడ్డు చెప్పని వ్యక్తి. పెద్ద కలలు కనాలని, నేను ఏదైనా సాధించగలనని నమ్మకం కలిగించిన వ్యక్తి. స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు ఎంత గొప్పగా ఉంటాయో తెలియజేసిన వ్యక్తి. నేను ఈయన గురించి ఒక పుస్తకం రాయగలను. ఓ మహిళగా నా కలల్ని సాకారం చేసి నన్ను ఈ స్థాయిలో నిలబెట్టావు. నేను నిజంగా అదృష్టవంతురాలిని విజ్జూ. ఇకపై ప్రతీది అందంగా, అర్థవంతంగా ఉంటుంది. ఎందుకంటే నువ్వు నాతో ఉన్నావు' అంటూ రష్మిక మందన్న తన పోస్ట్‌లో పేర్కొన్నది.

**బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా చేసుకున్నా : విజయ్**

వివాహానంతరం సోషల్‌మీడియా ఖాతాలో పెళ్లి ఫొటోలను షేర్ చేసిన విజయ్ దేవరకొండ తన ప్రేమకథను అభిమానులతో పంచుకున్నారు. తన బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానని చెప్పారు. 'ఓ రోజు ఆమె మిస్ అయినప్పుడు తెలిసింది.. తను పక్కనే ఉంటే బాగుండేదని. ఆమె ఎదురుగా ఉంటే తినే భోజనానికి కూడా ఓ అర్థం ఉంటుందని తెలుసుకున్నా. జిమ్‌లో తను పక్కనుంటే వర్కవుట్స్ తాలూకు కష్టం కూడా సులభంగా అనిపించేది. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా